Telugu Bhakti Pages

www.telugubhakti.com

Printer friendly version

Join Telugu Bhakti Pages group to get updates/ to participate in Dharmic discussions and to share thrilling religious views and divine experiences.

**Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/**

# మనీషా పంచకమ్

సత్యాచార్యస్య గమనే కదాచి న్ముక్తిదాయకమ్,
కాశీక్షేత్రం ప్రతి సహ గౌర్యా మార్గే తు శంకరమ్,
అన్త్యవేషధరం దృష్ట్వా గచ్ఛ గచ్ఛేతి చాబ్రవీత్,
శంకరం సోఽపి చండాలన్తం పునః ప్రాహ శంకరమ్.

అన్నమయా దన్నమయ మథవా చైతన్య మేవ చైతన్యాత్
ద్విజవర దూరీకర్తుం వాంఛసి కిం బ్రూహి గచ్ఛ గచ్ఛేతి.

కిం గంగాంబుని బింబితోఽంబరమణౌ చండాలవాటీపయః
పూరేచాంతర మస్తి కాంచన ఘటీ మృత్కుంభయోర్వాఽంబరే
ప్రత్యగ్వస్తుని నిస్తరంగసహజానందావబోధాంబుధౌ
విప్రోఽయం శ్వపచోఽయ మిత్యపి మహాన్ కోఽయం విభేదభ్రమః.

*సత్యాచారియైన ఆదిశంకరుడు ఒకప్పడు  ముక్తినొసగే కాశీక్షేత్రము ను దర్శించబోవుచుండెను. మార్గమధ్యములో గౌరీశంకరుడు చండాలునివేషము లో అడ్డుగా వచ్చెను. వానిని జూచి శంకరయతీంద్రులు 'తొలగుము, తొలగుము' అనిరి.*

*అప్పడా కైలాసపతి ఇట్లనెను. ఓ ద్విజోత్తమా! నీవు అన్నమయ శరీ మునుండి శరీరమును తొలగమనుచున్నావా? లేక చైతన్యమునుండి చైతన్యము ను తొలగమనుచున్నావా? (నీవు శరీరము గూర్చి చెప్పినచో రెంటికిని సార్థక్యము లేదు. కాదేని అందరిలోని చైతన్యమొకటే కావున ఎట్లుతొలగగలదు?) గంగాజల*

*మున గాని చండాలు నింటి ముందర జలాశయమున గాని ప్రతిబింబించిన సూర్యుని, యందు ఏమైనాతేడా వుందా? నిస్తరంగ - సహజానంద -జ్ఞానసముద్రమగు ఆత్మదృష్ట్యా 'ఇతడు చండాలుడు, ఇతడు బ్రాహ్మణుడు' అను భేదభావము నీకెలా కలిగినది? '*

జాగ్రత్స్వప్నసుషుప్తిషు స్ఫుటతరా యా యాసంవిసదుజ్జృంభతే
యాబ్రహ్మాది పిపీలికాంతతనుషు ప్రోత్సా జగత్సాక్షిణీ,
సై వాహం న చ దృశ్యవస్త్వితి దృఢప్రజ్ఞాఽపి యస్యాస్తిచేత్
చండాలోఽస్తు స తుద్విజోఽస్తు గురురిత్యేషా మనీషా మమ

బ్రహ్మైవాహమిదం జగచ్ఛ సకలం చిన్మాత్రవిస్తారితం
సర్వం చైత దవిద్యయా త్రిగుణయా శేషం మయా కల్పితమ్,
ఇత్థం యస్య దృఢా మతిః సుఖతరే నిత్యే పరే నిర్మలే
చండాలోఽస్తు సతుద్విజోఽస్తు గురురిత్యేషా మనీషా మమ.

శశ్వన్నశ్వరమేవ విశ్వమఖిలం నిశ్చత్య వాచా గురో
ర్నిత్యం బ్రహ్మ నిరన్తరం విమృశతా నిర్వ్యాజ్యశాన్తాత్మ,
భూతం భావి చ దుష్కృతం ప్రదహతా సంవిన్మయే పావకే
ప్రారబ్ధాయ సమర్పితం స్వవపు రిత్యేషా మనీషా మమ.

*జాగ్రత్స్వప్న సుషుప్తులయందు ఏ చైతన్యము చాలచక్కగా ప్రకాశిస్తున్నదో, ఏది బ్రహ్మమొదలు చిన్నచీమ వరకు సర్వప్రదేశముల సాక్షియైయున్నదో, నేనా చైతన్య స్వరూపాన్ని. నేను జడత్వాన్నిగాను - అను నిశ్చితజ్ఞానమెవరికి గలదో, అతడు చండాలుడైనను, బ్రాహ్మణుడైనను! అతడు నాకు గురువు. ఇది తథ్యము.*

*నేను బ్రహ్మస్వరూపుడను, ఈ ప్రపంచం కేవలమాత్రమైన చైతన్యంతో దేదీప్యంగావెలుగుతోంది. త్రిగుణాత్మకమగు అవిద్యవల్ల నాయందు కల్పితమైయున్నది -అను ధృఢబుద్ధిచే ఎవనికి సచ్చిదానందరూపమును, నిష్కళంకరూపమును, నిత్యమును అగు పరబ్రహ్మమున నిలచినదో, అతడు చండాల విప్రులలోనెవడైనను నాకు పూజనీయుడే. యిది నిశ్చయము.*

*గురువాక్యమునందు శ్రద్ధావిశ్వాసములనుంచి విశ్వమనంతమని అనిత్య మని నిశ్చయించి కపటములేని చిత్తముతో నిరంతరము నిత్యమగు బ్రహ్మమును ధ్యానించుచు, గతించిన, ప్రస్తుత, భవిష్యత్ కాలములందు నేనుచేసిన చేయబో యే చెడుపనులను దగ్ధం చేసితిని. ఇక సంవిన్మయాగ్నియందు ప్రారబ్ధ భోగమొనర్ప ఈ శరీరము నర్పించితిని. ఇదియే నిశ్చయము.*

యా తిర్యఙ్ నరదేవతాభిరహ మిత్యన్తః స్ఫుటా గృహ్యతే
యద్భాసాహృదయాక్ష దేహవిషయాభా న్తిస్వతోఽచేతనాః,
తాంభాస్యైః పిహితార్కమండల నిభాంస్ఫూర్తింసదాభావయన్
యోగీ నిర్వృతమానసో హి గురురిత్యేషా మనీషా మమ.

యత్ సౌఖ్యాంబుధిలేశలేశత ఇమే శక్రాదయా నిర్వృతాః
యచ్ఛిత్తే నితరాం ప్రశాన్తకలనే లబ్ధ్వా మునిర్ని ర్వృతః,
యస్మిన్నిత్యసుధాంబుధౌ గలిత ధీర్బ్రహ్మైవ న బ్రహ్మవిద్
యః కశ్చిత్ స సురేంద్రవంది పదో నూనం మనీషా మమ.

*దేనిని దేవ, మానవ, మృగాదులు 'నేను' అని అంతఃకరణమున అత్యంత స్పష్టముగ గ్రహించుచున్నవో, ఏది సూర్యుని వలన ప్రకాశింపబడు మేఘము వల్ల కప్పబడిన సూర్యమండలమును బోలుచు స్వయంప్రకాశమై యున్నదో, ఆ చైతన్యమునే ఏ యోగిపుంగవుడు సదా చింతించుచు శాంతచిత్తుడైయుం డునో, అతడే గురువు. ఇది నిశ్చయము.*

*ఏ సుఖసముద్రకణలేశమును బొంది ఇంద్రాదిదేవతలు ఆనందమునుపొం దుచున్నారో, ప్రశాంతచిత్తుడై ముని స్వచిత్తమున దేనిని బొంది ఆనందించుచు న్నాడో, ఆ నిత్యసుధాసముద్రమున ఎవని చిత్తము కరిగి పోయినదో, అతడు బ్రహ్మ వేత్తకాడు, బ్రహ్మయే. అట్టి మహాపురుషుని పాదములకు దేవేంద్రుడుకూడ నమ స్కరించును-అని నా నిశ్చితాభిప్రాయము.*

ఇది మనీషా పంచకము